ఆంధ్రజ్యోతి


andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.3 కనిష్ఠం 23.5

కామారెడ్డి

జిల్లా వార్తలు

5

గురువారం 10 అక్టోబరు 2024



రాజంపేటలో కేంద్ర జలశక్తి బృందం పర్యటన

రాజంపేట, అక్టోబరు 9: మండలంలోని ఆరేపల్లి, ఆర్గొండ గ్రామాల్లో బుధవారం కేంద్ర జలశక్తి అభియాన్ బృందం పర్యటించింది. భూగర్భ జలాల అభివృద్ధికి చేపట్టిన పనులల్లో శ్రీఆధర్వ శ్రీకృష్ణపవర్ సైంటిస్ట్ కేంద్ర భూగర్భ జలాలశాఖ ఆర్గొండలోని స్పింగ్ సోలార్ పవర్ యూనిట్‌లో గల్లిఫ్లగ్‌ఫాంపండ్, ఆరేపల్లిలో ఉన్న ఫార్మ్‌ఫండ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సురేందర్, భూగర్భ జలాలశాఖధికారి సతీష్ యాదవ్, డీఆర్‌డీఏ ఫైనాన్స్ మేనేజర్ రామ్‌నారాయణ, ఎంపీడీవో రఘురాం పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిశీలించాలి

● కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డిటౌన్, అక్టోబరు 9: పెండింగ్‌లో ఉన్న ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకం కింద ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్‌ఆర్‌ఎస్ పథకంకింద వచ్చిన అర్జీలను పరిశీలించి క్షేత్ర పర్యటనలు చేసి ఆయా భూములను సర్వే నంబర్‌ల వారిగా పరిశీలించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చేవారంలో మళ్లి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అప్పటిలోగా క్షేత్రపర్యటనలు చేసి ఇంప్రూవ్‌మెంట్ కనబరచాలని తెలిపారు. మండలాలు, మున్సిపాలిటీల వారిగా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇరిగేషన్ సీఈశ్రీనివాస్, ఆర్‌డీఓలు రంగనాథ్‌రావు, ప్రభాకర్, డీపీవో శ్రీనివాస్‌రావు, జిల్లా సంక్షేమాధికారి బావయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వైభవంగా పూల పండుగ



● వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డిటౌన్, అక్టోబరు 9: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళా ఉద్యోగులు బతుకమ్మను ఆడారు. వేడుకల్లో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబంకోసం, పిల్లల భవిష్యత్తుకోసం ప్రతి మహిళా కష్టపడాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. స్వ యం సహాయక బృందాలకు ప్రభుత్వం అంది స్తు న్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, వ్యాపార రంగంలో రాణించాలని కలెక్టర్ తెలిపారు. బతుకమ్మ కార్యక్రమంలో మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం ఉత్తమ మహిళా సంఘాలకు బహుమతులు అందజేశారు. ఇందులో మొదటి బహుమతి భిక్కనూరు మండలం మహిళా సంఘం, ద్వితీయ బహుమతి మాచారెడ్డి మండలం మహిళా సంఘం, తృతీయ బహుమతి సదాశివనగర్ మండల మహిళా సంఘాలకు బహుమతులు అందించారు. అంతకముందు బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీవో సురేందర్, సీపీవో రాజారాం, జిల్లా సంక్షేమాధికారి బావయ్య తదితరులు పాల్గొన్నారు.





బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్

నేడే సద్దుల బతుకమ్మ

కామారెడ్డి టౌన్, అక్టోబరు 9: దేశంలో ఎక్కడా లేని విధంగా తొమ్మిది రోజుల పాటు పూలను పూజిస్తూ.. పాటలు పాడుతూ మహిళలు ఆహ్లాదంగా జరుపుకొనే బతుకమ్మ సంబరాలు నేటి సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు చెరువులు, కుంటలు, ఆలయాల వద్ద మున్సిపల్, పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు, సాయిబాబా ఆలయం, వివేకనంద కాలనీలోని హనుమాన్ ఆలయం, పెద్దమ్మగుడి వద్ద, కోడూరి హనుమాన్ ఆలయంతో పాటు పలు ప్రాంతాల్లో నీటితొట్టిలు ఏర్పాటు చేశారు. కాగా, ప్రతి ఏడాది బతుకమ్మ, దసరా పండుగలు రోజుల వ్యవధిలోనే ఉండడంతో ప్రజలు పెద్ద ఎత్తున వస్త్రాలు, ఇతర వస్తువుల కొనుగోలు చేస్తున్నారు.



ఉపాధ్యాయురాలిగా మాజీ ప్రజాప్రతినిధి



ఉపాధ్యాయురాలిగా ఎంపికైన చంద్రభాగ

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 9: ఆమె మొన్నటి వరకు పెద్ద కొడప్‌గల్ మండలానికి జడ్పీటీసీగా సేవలు అందించారు. ఐదేళ్ల పాటు ప్రజాప్రతినిధిగా ఉండి ప్రజలకు సేవ చేశారు. ఇక ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన ఆమె ఇప్పుడు చిన్నారులకు పాఠాలు చెప్పబోతున్నారు. ఆమెనే పెద్ద కొడప్‌గల్ మండలం పెద్ద దేవిసింగ్ తండాకు చెందిన చంద్రభాగ. జడ్పీటీసీగా పనిచేసిన చంద్రభాగ పదవీ కాలం పూర్తికావడంతో ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయి డీఎస్సీలో ఉపాధ్యాయురాలిగా బుధవారం ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తాను జడ్పీటీసీగా ఎన్నిక కాకముందు విద్యా వలంటీర్‌గా చిన్నారులకు విద్యా బోధన చేశానని, ఆ స్ఫూర్తితోనే తిరిగి ఉపాధ్యాయ వృత్తిలోకి ఆసక్తిగా వస్తున్నా నని చంద్రభాగ తెలిపారు.

జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలుచేయాలి



సమావేశంలో పాల్గొన్న ఆయా సంఘాల నాయకులు

కామారెడ్డిటౌన్, అక్టోబరు 9: విద్యా, ఉద్యోగాలలో జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలుచేయాలని ఆయా సంఘాల నాయకులు అన్నారు. బుధవారం ఎస్‌ఆర్‌కే కళాశాలలోని హాల్‌లో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు తీరుపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌లు కేవలంఅగ్రవర్ణ పేదలకు మాత్రమే అమలుచేయాలని 6 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్‌లు ఏ ప్రతిపాదికన అమలుచేస్తున్నారో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలుపాలన్నారు. కొన్ని సంవత్సరాలుగా బీసీ సమగ్రకులగణన చేసి రిజర్వేషన్ అమలు చేయాలని ఉద్యమాలు చేస్తుంటే అగ్రవర్ణపేదలు ఐదుశాతం ఉన్నవాళ్లకి 10శాతం రిజర్వేషన్‌లు ఎలా అమలుచేస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా బీసీ జనాభా 55శాతం కన్న ఎక్కువగా ఉంటే వారికి అమలుచేయాల్సిన రిజర్వేషన్లు అమలుచేయకుండా 27శాతాన్ని అమలుచేసి బీసీ కులాలకు సరైన న్యాయం చేయకుండా ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీపీఎంరాష్ట్రకార్యదర్శి విఠల్,అంబేద్కర్‌యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకులబాబు, బామ్‌సేఫ్ రాష్ట్రకార్యదర్శి నరేందర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటి,బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ సిద్ధిరాములు, జేఏసీ కన్వీనర్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో బీజేపీ శ్రేణుల సంబరాలు

బీర్కూర్, అక్టోబరు 9: హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో బీజేపీ మంచి ఫలితాలు సాధించింది. ఈ మేరకు బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం బీజేపీ శ్రేణులు బాణసంచా కాల్చి సీట్లను పంపిణీ చేస్తూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. హర్యానా రాష్ట్రంలో బీజేపీ ముచ్చటగా మూడో సారి గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిందని, అలాగే జమ్మూ కాశ్మీర్‌లో మెజారిటీ స్థానాలను గెలుచుకుందని బీజేపీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీరుగొండ, శ్రీనివాస్, రవి, శ్రావణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందుల్లో ధరణి ఆపరేటర్లు

● ఎనిమిది నెలలుగా అందని వేతనాలు

మద్నూర్, అక్టోబరు 9 : ధరణి ఆపరేటర్లు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. 8 నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని పలువురు ఆపరేటర్లు వాపోతున్నారు. వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. దసరా, బతుకమ్మ, దీపావళి పండుగ పూట కూడా తాము అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆపరేటర్లకు ప్రారంభంలో రూ.9 వేల వేతనం చెల్లించగా ప్రస్తుతం రూ.14033 వేతనం అందజేస్తున్నారు. కటింగ్‌లు పోను రూ.12 వేలు చేతికి వస్తున్నట్లు పలువురు ఆపరేటర్లు పేర్కొంటున్నారు. గత ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు వేతనాలు అందడం లేదని ఎఫ్‌టీఎస్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఒక్కో ఉద్యోగికి నెలవారీగా రూ. 29,500 వేతనం ప్రైవేట్ ఏజెన్సీకి చెల్లిస్తున్నారు. తమకు రూ.12,032 మాత్రమే అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 8 నెలలుగా వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల డివిజన్ ధరణి ఆపరేటర్లు సబ్ కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించి పండుగ సమయంలోనైనా తమకు వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మద్నూర్ తహసీల్దార్ కార్యాలయం

బాన్సువాడలో వరుస దొంగతనాలు

● పగలు, రాత్రీ తేడా లేకుండా చోరీలకు పాల్పడుతున్న ముఠా..

● భయాందోళనకు గురవుతున్న ప్రజలు



బాన్సువాడ పట్టణంలోని బండగల్లీలో ఇంట్లో చిందరవందరగా పడేసిన వస్తువులు

బాన్సువాడ, అక్టోబరు 9: బాన్సువాడలో రోజు ఏదో ఒక చోట దొంగతనం జరుగుతూనే ఉంది. పగలు, రాత్రి తేడా లేకుండా దొంగల ముఠా విచ్చలవిడిగా చోరీలకు పట్టపగలు బ్యాంకుల వద్ద రెక్కీలు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనాల నుంచి డబ్బులు చోరీ చేయడం రాత్రివేళలో ఇంటికి తాళాలు ఉంటే చాలు చోరీలకు పాల్పడుతూ ముఠా ఎంత దొరికితే అంతా దోచుకెళ్లడం జరుగుతుంది. దీంతో బాన్సువాడ పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా పట్టణంలోని బండగల్లిలో నివాసం ఉండే సమీ ఇంటికి తాళం వేసి రెండు రోజులు ఊరికి వెళ్ళి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడ్డారు. తులంన్నర బంగారం ఎత్తుకుపోయారు. ఇలాగే రోజు ఏదో ఒక చోట దొంగతనం జరుగుతూనే ఉంది. నిన్న సమీయుద్దీన్ అనే వ్యక్తి బ్యాంకు నుంచి ఒక లక్షరూపాయలు డ్రా చేసుకుని పోతుండగా మార్గమధ్యలో పాలు కొనుగోలు చేస్తుండగా వాహనంలో నుంచి డబ్బులు దోచుకుపోయారు. గత నాలుగు రోజుల క్రితం చైతన్య కాలనీలో ఒక ఇంట్లో మహిళపై దాడి చేసి, దొంగిలించడానికి ప్రయత్నం చేశారు. ఈ విధంగా బాన్సువాడలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో పట్టణ ప్రజలు భయాందోళనకు చెందుతున్నారు. పట్టణంలో పోలీసుల గస్తీ తిరుగుతున్న వారి కండ్లు గప్పి చోరీలకు పాల్పడుతున్నారు దొంగలు. కాగా ఇన్ని చోరీలు జరిగినా ఏ ఒక్క దొంగను కూడా పట్టుకొనలేదు. పోలీసుల పనితీరుపై విమర్శిస్తున్నారు. ప్రజలు, దసరా పండుగ సందర్భంగా ప్రజలు తమతమ ఊరిలోకి వెళ్లడంతో దొంగల ముఠా అదే అణువుగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కాలుష్య రహిత పర్యావరణ నిర్మాణానికి కృషి చేద్దాం

● వ్యవసాయశాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బైక్ నడుపుతున్న పోచారం

బాన్సువాడటౌన్, అక్టోబరు 9: కాలుష్య రహిత పర్యావరణ నిర్మాణానికి కృషి చేద్దామని ప్రభుత్వ వ్యవసాయశాఖ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఏడీఎంఎస్ ఈ - బైక్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాటరీ బైక్‌లతో కాలుష్య నివారణ సాధ్యమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్, మున్సిపల్ చైర్మెన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మెన్ ఎర్వల కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పార్టీలో ఎదుగుదలను చూసి ఓర్వలేకే సస్పెన్షన్



సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 9: కాంగ్రెస్ పార్టీలో తన ఎదుగుదల ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేశారని జుక్కల్ నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరవింద్ పేర్కొన్నారు. బుధవారం పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి జాతీయ నాయకత్వం జుక్కల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమిస్తే, జుక్కల్‌కు చెందిన కాంగ్రెస్ పెద్దలు తాను పార్టీకి వ్యతిరేకంగా గత ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో పని చేశాననే కారణంతో పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయించారని ఆరోపించారు. తాను గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశానని, ఇది మరిచిన నాయకులు తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారని విమర్శించారు. గతంలో జుక్కల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జెండా ఎగురవేసే వారు లేకపోతే తాను నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయించిన విషయం గుర్తు చేశారు. ప్రస్తుతం జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరికి కనీసం పార్టీ సభ్యత్వం లేదని అటువంటి వారు నేడు పార్టీలో ఉన్నారన్న విషయం పార్టీ పెద్దలు మరిచారా అని ప్రశ్నించారు. తనను గతంలోనే పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు చేస్తున్న ప్రకటనలలో ఏమాత్రం నిజం లేదని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నిజాంసాగర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

కామారెడ్డిటౌన్, అక్టోబరు 9: కామారెడ్డి పట్టణంలోని 45 వవార్డులో బుధవారం బోరు మోటార్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ వార్డులో నీటిసమస్యను తీర్చేందుకు బోరు మోటార్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అదే విధంగా బతుకమ్మసంబరాల అనంతరం వాటిని నీటిలో వేసేందుకు పెద్దచెరువు వద్ద ఏర్పాట్లు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పిట్ల వేణు, నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మోటార్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

రాజంపేట పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ సింధూశర్మ

రాజంపేట, అక్టోబరు 9: రాజంపేట పోలీసుస్టేషన్‌ను బుధవారం ఎస్పీ సింధూశర్మ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేశ్వర్‌రావు, భిక్కనూర్ సీఐ సంపత్, ఎస్సై పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కేసుల వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ

సరస్వతీ రూపంలో అమ్మవారి దర్శనం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 9: దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతీ రూపంలో దుర్గాదేవిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చేతిలో వీణా, అభయహస్తాన్ని అందిస్తున్నట్లుగా అలంకరించారు. పలు ప్రాంతాల్లో మంటపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్‌లో కొలువుదీరిన అమ్మవారిని సరస్వతీ రూపంలో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రమేష్, మహేందర్, ఆది ష్, సందీప్, సాయి కుమార్, గంగా మహిపాల్, రాజు, అను పాల్గొన్నారు.



డ్రైఫ్రూట్స్ అలంకరణలో వాసవీమాత

నేడు దుర్గాదేవి రూపంలో...

దేవీనవరాత్రి ఉత్సవాల్లో అతి ముఖ్యమైన రోజుగా భావించే దుర్గాదేవి రూపంలో అమ్మవారు గురువారం భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారు భక్తులను త్రిశూల ధరిణితో భక్తులు దర్శించుకోవడం వల్ల సకల కష్టాలు తొలగిపోయి అమ్మ అనుగ్రహం లభిస్తుందని భక్తులు భావిస్తారు. ఆలయాల్లో, మంటపాల్లో ప్రత్యేక పూజలతో పాటు ఛండీ హోమాలు నిర్వహిస్తారు. అమ్మవారికి తీపికరమైన నైవేద్యాలు సమర్పించడం తో పాటు మహా అన్నప్రసాదాన్ని నిర్వహించడం ప్రత్యేకంగా భావిస్తారు.

కన్నుల పండుగగా లక్ష్మీనారాయణ కల్యాణోత్సవం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 9: నగరంలోని దుబ్బ ప్రాంతంలోగల శ్రీమహాలక్ష్మి మందిరంలో నవరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై లక్ష్మీనారాయణ విగ్రహాన్ని ఉంచి వేదపండితులు సంపత్‌కుమారాచార్య, గోవర్ధన కృష్ణమాచార్య మంత్రాలు పఠించగా అర్చకులు రాజుగోపాలాచార్యులు, సేనాపతి శ్రీనివాసాచార్యులు కల్యాణ తంతును జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నప్రసాదంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అశోక్, సందీప్, సురేష్, రమేష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే


నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 9: నగరంలో పలు డివిజన్‌లలో దేవి మండపాల నిర్వాహకులు నిర్వహించిన అన్నదానం, పూజా కార్యక్రమాలలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. బుధవారం ఆయన నగరంలోని పలు దేవిమండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో దేవినవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణలో దసరా, దేవి నవరాత్రులకు ప్రత్యేక స్థానం ఉందని, చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకోవడం, దసరాకు ముందు అమ్మవారి ఉత్సవాలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఒక్కోరోజు ఒక్కో రూపంలో అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు. అమ్మ ఆశీర్వాదంతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అన్నదానాలలో పాల్గొని భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా వడ్డించారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్







బాన్సువాడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

● మహిళా ఉద్యోగినులతో కలిసి బతుకమ్మ ఆడిన సబ్ కలెక్టర్ కిరణ్మయి


బాన్సువాడలో బతుకమ్మ ఆడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి


దోంగ్లిలో బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీ మహిళలు

బాన్సువాడ, అక్టోబరు 9: పట్టణంలోని డివిజన్ సమీకృత కార్యాలయ సముదాయాల వద్ద బుధవారం బాన్సువాడ డివిజన్ ఉద్యోగులు టీజీవోస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఆట, పాటలను ప్రారంభించారు. డివిజన్‌లోని అన్ని శాఖల మహిళా ఉద్యోగినులతో బతుకమ్మలను పేర్చి ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగినులతో కలిసి సబ్ కలెక్టర్ కిరణ్మయి బతుకమ్మ ఆడారు. మహిళా ఉద్యోగులు వివిధ శాఖల అధికారిణులు బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాన్సువాడ డివిజన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జగన్ మహిళా ఉద్యోగినులు ఏర్పాట్లు చేపట్టారు.

దోంగ్లి మండలంలో..

మద్నూర్: దోంగ్లి మండల కేంద్రంలో తహసీల్దార్ రేణుకా చౌహాన్, సీడీపీవో కళావతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఆయా గ్రామాలతో పాటు పల్లెల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్ధలతో పూలతో పేర్చిన బతుకమ్మలను ఆలయాల వద్దకు తీసుకు వచ్చి మహిళలు ఆడుతూ పాడుతూ కోలాటాలు వేస్తూ భక్తి పాటలు పాడుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో మహిళలు ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తి పాటలు పాడుకున్నారు. తీరొక్క పూలతో పేర్చి అలంకరించిన బతుకమ్మలతో సందడి చేశారు. ఊరువాడా అంతా ఒకే చోటకు చేరి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటం నృత్యాలతో సద్దుల బతుకమ్మ అట్టహాసంగా జరుపుకున్నారు.

చెరువులు, నాళాలు

కబ్జా చేస్తే చర్యలు చేపట్టాలి

● జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

పిట్లం, అక్టోబరు9: చెరువులు, నాళాలు ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. పిట్లం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చెశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో చెరువులు, నాళాలు, ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలలో ఉన్నాయని అధికారుల వద్ద వివరాలు సేకరించారు. చెరువులలో సర్వే చెపట్టి హద్దులు ఎర్పాటు చెయాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 13 వందలు వచ్చిన వాటిని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించి వివరాలు పంపించాలని తహసీల్దార్‌కు సూచించారు. ప్రభుత్వ అనుమతులు లెకుండ అక్రమంగా ఎలాంటి లే అవుట్ ప్లాట్‌లు చేయరాదని అలాంటి వారిపై చర్యలు తీసుకొవాలని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కమలాకర్, ఆర్‌ఐ శీతల్, కార్యదర్శి యాదగిరి, తదితరులు ఉన్నారు.

దళారులను నమ్మి

రైతులు మోసపోవద్దు

● తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి

డొంకేశ్వర్, అక్టోబరు 9 : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. బుధవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో రుణం ద్వారా మంజూరైన గిరి అవులను, మహిళలకు కుట్టుమిషన్లు, బైకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే సోయా వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవుల యొక్క విశిష్టతను రైతులకు తెలిపారు. డొంకేశ్వర్ సొసైటీ ఆధ్వర్యంలో అవులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ముందుకు వచ్చిన పాలకవర్గాన్ని అభినందించారు. రైతులకు ఎరువులు కావల్సిన వస్తే సొసైటీల ద్వారానే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రైవేటు ట్రేడర్స్ దగ్గరకు వెళ్ళి అదనంగా డబ్బులు చెల్లించి రైతులు నష్టపోవద్దని తెలిపారు. డొంకేశ్వర్ మండలంలో మార్కెట్ నిధులతో 11 గ్రామాలలో ఎక్కడైనా పెద్ద గోదామును నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని చైర్మన్ భరత్‌రెడ్డి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భరత్ రెడ్డి, మంగి రాములు, మహరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన

జల్ శక్తి అభియాన్ కేంద్ర బృందం


రాఘవపల్లిలో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

నాగిరెడ్డిపేట, అక్టోబరు 9 : నాగిరెడ్డిపేట మండలంలోని రాఘవపల్లి గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను జల్ శక్తి అభియాన్ కేంద్రం బృందం అధికారులు బుధవారం పరిశీలించారు. రాఘవపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులను జల్ శక్తి అభియాన్ కేంద్ర బృందం నోడల్ అధికారి, డిప్యూటీ సెక్రటరీ (ఐసీ అండ్ జీ 20) మినిస్ట్రీ ఆఫ్ సెక్రటరీ బెంజమిన్ కరుణాకర్ పరిశీలించారు. గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేసిన పనులు ఇంకుడు గుంత, చెరువుల పూడికతీత, ఊటకుంటలో పూడిక తీత పనులు ఆయన పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలను వాటి వల్ల ప్రజలకు కలిగిన ఉపయోగాలను ఆయన స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సురేందర్, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఏపీవో సాయిలు, టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

'సార్.. నాకు న్యాయం చేయండి'


డీఈవో కార్యాలయం వద్ద మాట్లాడుతున్న దీపిక

కామారెడ్డిటౌన్, అక్టోబరు 9: ప్రభుత్వ ఉద్యోగం ఉన్న మహిళనే మళ్లీ ఉద్యోగానికి ఎంపిక చేసి తనకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ డీఎస్సీ అభ్యర్థిని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి వచ్చింది. ఆమె కథనం ప్రకారం.. జిల్లాలోని మహ్మదనగర్ మండల కేంద్రానికి చెందిన ధన్‌పాల్ దీపికకు ఇటీవల విడుదలైన డీఎస్‌సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ సబ్జెక్ట్‌లో 22వ ర్యాంకు వచ్చింది. జిల్లా విద్యాశాఖాధికారులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో 1:3 వారీగా అభ్యర్థులను పరిశీలనకు పిలవడంతో ఆమె సైతం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి హాజరైంది. అయితే వెరిఫికేషన్ ప్రక్రియలో తనకు ఈడబ్ల్యుఎస్ కోటాలో ఉద్యోగం రావాల్సి ఉండగా.. పిట్లం మండలంలోని జ్యోతిబాపూలే పాఠశాలలో ఇప్పటికే టీజీటీగా పనిచేస్తున్న ఓ మహిళను ఈడబ్ల్యుఎస్ కోటాలో ఎంపిక చేశారని ఆరోపించింది. ఇప్పటికే ఉద్యోగం ఉన్న ఆ మహిళను ఓసీ కోటాలో ఎంపిక చేయాల్సి ఉండగా.. అర్హత లేకున్నా, ఈడబ్ల్యుఎస్ కోటాలో ఎంపిక చేయడంతో తనకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై తాను ఈ నెల 5వ తేదీన డీఈవోకు, కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశానని.. కానీ తనకు ఎలాంటి న్యాయం జరగడం లేదని పేర్కొంది. తనకు న్యాయంగా రావాల్సిన పోస్టును తనకు ఇప్పించే విధంగా కలెక్టర్ మరోసారి దృష్టి సారించి.. న్యాయం చేయాలని దీపిక కోరారు.

దుర్గమాత మండపాల్లో వైభవంగా కొనసాగుతున్న పూజలు


జనగామలో హోమం నిర్వహిస్తున్న స్వాములు


దోమకొండలో దుర్గమాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

దోమకొండ, (బీబీపేట) అక్టోబరు 9:బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలోని దుర్గమాత మండపంలో బుధవారం దుర్గమాత స్వాములు హోమం నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.గ్రామంలో భారీ సెట్టింగ్‌తో ఏర్పాటు చేసిన దుర్గమాత మండపానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి తీలకించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొప్పెర రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, సంతోష్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

దోమకొండ,(బీబీపేట) : దోమకొండ, బీబీపేట గ్రామాల్లోని దుర్గమాత మండపాల వద్ద బుధవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి వేళల్లో యువతి, యువకులు దాండియా ఆటలతో ఆకట్టుకుంటున్నారు. మండపాల నిర్వహకులు ప్రత్యేక అలంకరణతో పాటు విద్యుత్ దీపాలు అందంగా తీర్చిదిద్దారు. దుర్గమాత మండపాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి


మద్నూర్‌లో ఓటరు నమోదు కౌంటర్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మద్నూర్, అక్టోబరు 9: మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని 2021 అక్టోబరు 31వ తేదికి ముందు డిగ్రీ పాసైన వారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అదే విధంగా టీచర్స్ ఎమ్మెల్సీకి 2021 అక్టోబరు 31 నాటికి ఉపాధ్యాయ వృత్తి మూడేళ్లు పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మొబైల్ ఫోన్‌లో కూడా చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం సంబంధిత ధృవపత్రాలను తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో అందజేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కౌంటర్‌ను పరిశీలించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి దరఖాస్తు చేసుకున్న వారి ధృవ పత్రాలను పరిశీలించారు. ప్రతి డాక్యుమెంట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, విచారించిన అనంతరం ఫైనల్ చేయడానికి సంబంధిత రిటర్నింగ్ అధికారికి పంపాలని ఆదేశించారు. తహసీల్దార్ ముజీబ్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ విజయ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మణ్, తుకారం, అజయ్, సంజీవ్‌లు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: నిజామాబాద్ - కరీంనగర్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రాంతాల్లోని ఓటు హక్కు లేని పట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎల్లారెడ్డి తహసీల్దార్ మహేందర్‌కుమార్ సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఓటు హక్కును ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందు కోసం డిగ్రీ మెమో, ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్ ఓటరు ఐడీ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో ఒకటి, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, ఇమెయిల్ ఐడీ, డిగ్రీ 2021 నవంబర్ లోపు పూర్తి చేసి ఉండాలన్నారు. అలాగే డిగ్రీ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్‌లపై గెజిటెడ్ అధికారులతో అటెస్టెడ్ చేయించి తమ ఓటు హక్కును ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న మౌలిక

వసతులను త్వరగా పూర్తి చేయాలి


డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పరిశీలిస్తున్న ఆర్డీవో మన్నె ప్రభాకర్

ఎల్లారెడ్డి, అక్టోబరు 9 : పట్టణ పరిధిలోని సుమార్పేట్ బేస్ వద్ద నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా రోడ్లు, మురికి కాలువలు విద్యుత్ సరఫరా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ శ్రీహరి రాజు, తహసీల్దార్ మహేందర్, డీఈ గిరిధర్, ఏఈ వినోద్, కౌన్సిలర్ నీలకంఠం, నాయకులు విక్రాంత్‌రెడ్డి, ననుగొండ శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో మాదిగ

అభ్యర్థులకు అన్యాయం: ఎమ్మార్పీఎస్

కామారెడ్డి టౌన్, అక్టోబరు 9: డీఎస్‌సీలో మాదిగ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే డీఎస్సీ ఫలితాలు ప్రకటించడంతో మాదిగ ఉపకులాల అభ్యర్థులకు అన్యాయం జరిగిందని అన్నారు. 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పోరాటం చేయడంతో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని చెప్పిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత రెండు నెలల క్రితం అసెంబ్లీసాక్షిగా ఎస్‌సీ వర్గీకరణ చేస్తానని చెప్పిచేయకుండానే డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడంతో విద్యార్థులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా వర్గీకరణ చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎంఆర్‌పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, రాష్ట్ర కార్యదర్శి పద్మారావు, బాల్‌రాజు, లావణ్య, సురేష్ పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గ్రామాలను పరిశుభ్రంగా

ఉంచేలా చర్యలు తీసుకోండి

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 9: జుక్కల్ మండలంలోని అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బంగారుపల్లి, మైబాపూర్, వజ్రఖండి, నాగల్‌గాం, ఖండేబల్లూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో పాటుగానే మురికికాలువల చుట్టూ ఉన్న ముళ్ళ పొదలు తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బంగారు పల్లి పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దాబా నిర్వాహకులపై కేసు నమోదు

బిచ్కుంద, అక్టోబరు 9: మండలంలోని జాతీయ రహదారి వెంట ఉన్న ప్యారడైస్ దాబాలో బుధవారం తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపారు. దాబాలలో మద్యం సిట్టింగ్‌లు చేయిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టగా రెండు దాబాలలో మద్యం బాటిల్లు లభించగా నిర్వాహకుడు గంగాధర్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. దాబాలలో నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్‌లు వేయిస్తే కేసులు నమోదుచేస్తామని ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

అభివృద్ధి సాధ్యం: మాజీ జడ్పీటీసీ


మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ నారెడ్డిమోహన్‌రెడ్డి

రామారెడ్డి, అక్టోబరు 9: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధిసాధ్యమని,ప్రతిపక్షాల విమర్శలను ప్రజల్లో ఉండి తిప్పికొట్టాలని మాజీ జడ్పీటీసీ నారెడ్డిమోహన్‌రెడ్డి విమర్శించారు. రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో ఆయ న మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన పడవద్దని, కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని, అధిష్టానం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించేలా కృషిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన 6 గ్యారెంటిలను అమలుచేసిందని, కార్యకర్తలు ప్రభుత్వ పథకాల అమలును ప్రతీ గడపగడపకు తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్దిపొందేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కామారెడ్డి జిల్లా ప్రజలకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
విఠల్ రెడ్డి
విజయ భాస్కర్ రెడ్డి
కాంగ్రెస్ యూత్ నాయకులు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కామారెడ్డి జిల్లా ప్రజలకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
శివసాయి మెడికల్
ఓంసాయి మెడికల్
మణికంఠ మెడికల్
వెంకటేశ్వర్ మెడికల్ ఏజెన్సీ
సిద్ధిరామేశ్వర మెడికల్ ఏజెన్సీ
వెంకటసాయి మెడికల్
శ్రీసాయి మెడికల్
సాయిమోక్ష మెడికల్
సాయి ఫార్మసీ
ఔషధ మెడికల్
బాలాజీ మెడికల్
హెల్త్‌కేర్ మెడికల్
బిచ్కుంద మెడికల్ అసోసియేషన్ - బిచ్కుంద


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కామారెడ్డి జిల్లా ప్రజలకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
HAPPY Bathukamma
బిచ్కుంద మండల ప్రజలు



ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కామారెడ్డి జిల్లా ప్రజలకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, అనధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
గడ్డం బాల్‌రాజ్ అధ్యక్షులు
రేషన్ డీలర్లు :
రాజు, హన్మంత్, బస్వంత్, గణేష్, రాజేశ్వర్, తోట కృష్ణ, సవిత,
రమేష్, సిహెచ్ లక్ష్మణ్, బుచ్చిబాయి, గంగభూషణ్, రాంచందర్ హైమద్
బాబా, విఠల్, లక్ష్మణ్, నాగేష్, సాయికుమార్, వినోద
HAPPY Bathukamma
మండల రేషన్ డీలర్ల సంఘం - బిచ్కుంద


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ ఆశీష్ సంగ్వాన్ గారు
జిల్లా కలెక్టర్, కామారెడ్డి
కిరణ్మయి కొప్పిశెట్టి గారు
సబ్ కలెక్టర్, బాన్సువాడ
శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి గారు
ఎంపీవో
HAPPY Bathukamma
మండల ప్రజలకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
మండల పంచాయతీ కార్యదర్శుల బృందం-పెద్దకొడప్‌గల్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆశీష్ సంగ్వాన్ గారు
జిల్లా కలెక్టర్, కామారెడ్డి
కిరణ్మయి కొప్పిశెట్టి గారు
సబ్ కలెక్టర్, బాన్సువాడ
శ్రీ శ్రీనివాస్ గారు
ఎంపీడీవో
శ్రీ రాము గారు
ఎంపీవో
మండల ప్రజలకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
HAPPY Bathukamma
మండల పంచాయతీ కార్యదర్శుల బృందం-జుక్కల్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు,
అధికారులకు,
ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
బతుకమ్మ,
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ. మారెడ్డి రజిత వెంకటరాంరెడ్డి
అభినందనలతో.. కార్యదర్శి మరియు సిబ్బంది వ్య.మా.క - ఎల్లారెడ్డి


మండల ప్రజలకు, రైతులకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా,
దీపావళి
శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఏగుల నర్సింలు
యం. ప్రశాంత్ గౌడ్
పీఏసీఎస్ వైస్ చైర్మన్, ఎల్లారెడ్డి
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.లి॥ ఎల్లారెడ్డి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ బి. నాగేశ్వర రావు
M.B.B.S., M.S
జనరల్ సర్జన్ & లాపరోస్కోపిక్ సర్జన్, ఎండోస్కోపిస్ట్
రి.నెం.41775
ఫోన్ : 08465-228617, 9000489838
డా॥ అర్చన
M.B.B.S., DGO Gynacologist
డా॥ ప్రదీప్
M.B.B.S., DA. Anaesthetist
డా॥ యస్.ఉపేంద్ర
M.S., (Ortho)
ఎల్లారెడ్డి ప్రజలకు వైద్య సేవలు ప్రారంభించి నేటికి
22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా
ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్
ఎల్లారెడ్డి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతిరోజు కొత్త కొత్త విషయాలు,
సరికొత్త వార్తల సమాహారంతో
సమాజ నిర్మాణంలో తనదైన పాత్ర పోషిస్తున్న
నిరంతర వార్తాసారథి ఆంధ్రజ్యోతి దినపత్రిక
యాజమాన్యానికి, పాత్రికేయులకు
వార్షికోత్సవ శుభాకాంక్షలు..
ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు, డాక్టర్లకు,
అధికారులకు, నాయకులకు,
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
డా॥ రవీంద్ర మోహన్ M.B.B.S., M.S.
సివిల్ సర్జన్ స్పెషలిస్ట్
ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది
ఎల్లారెడ్డి CHC సిబ్బంది


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు, మహిళలకు, అధికారులకు, నాయకులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
శ్రీ ఆశీష్ సంగ్వాన్ గారు
జిల్లా కలెక్టర్
ప్రభాకర్
గిరిధర్
సరిత


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎల్లారెడ్డి మండల ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
బ్రిలియంట్ హైస్కూల్
ఎల్లారెడ్డి
రేణుక హైస్కూల్
ఎల్లారెడ్డి
కృష్ణవేణి హైస్కూల్
ఎల్లారెడ్డి
నలంద జూనియర్ కాలేజ్
మెయిన్‌రోడ్, ఎల్లారెడ్డి
రేణుక ఒకేషనల్ జూనియర్ కాలేజ్
ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి ప్రైవేట్ కళాశాలలు మరియు పాఠశాలలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు, మహిళలకు,
బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
కుడుముల సత్యనారాయణ
Ex. మున్సిపల్ చైర్మన్, ఎల్లారెడ్డి